https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 | సోమవారం సెప్టెంబర్ 04 2023 | https://vijayamdaily.com





# ఖమ్మ ఎంపీగా 'షర్మిళ'



## కాంగ్రెస్ గూటిలోకి సీఎం సిస్టర్

- టిక్కెట్ రేసులో చర్చలు సఫలం
- పాలేరుతో పాటు మూడు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని అడిగిన షర్మిళ
- ఎంపీతో పాటు మరో ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తామన్న కాంగ్రెస్
- దళితబిడ్డకు టిక్కెట్ ఇచ్చే అవకాశం
- త్వరలో తెలంగాణకు ప్రియాంక గాంధీ
- హైదరాబాద్‌లో విజయమ్మను కలవనున్న ప్రియాంక గాంధీ.. అదే రోజు పార్టీ విలీనం

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా నూతన పార్టీని ఏర్పాటు చేసిన వైఎస్ షర్మిళ పార్టీ బలోపేతం కోసం శతవిధాల ప్రయత్నాలు చేశారు..మొదలు పార్టీ జడ్ స్పీడ్‌లో వెళ్లినప్పటికి ఆ తరువాత బ్రేక్‌లు పడుతూ వచ్చాయి.. కోటి ఆశలతో పార్టీని స్థాపించి అదే ఊపుతో పాదయాత్ర చేపట్టిన వైఎస్ షర్మిళకు తెలంగాణ ప్రజలు ఊహించని షాక్ ఇచ్చారు.. మొదట పార్టీ అవిష్కరణ సమయంలో పార్టీలోకి వచ్చిన నాయకత్వం తప్ప ఆ తరువాత పెద్దగా చేరికలు కనిపించలేదు.. పైగా పార్టీలోకి వచ్చిన వారు తిరిగి వెనుదిరిగి వెళ్లిపోయారు.. ఫలితంగా పార్టీని నడపడం కష్టమని భావించిన వైఎస్ షర్మిళ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నయ పార్టీలో విలీనం చేస్తే బాగుంటుందని భావించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేందుకు వైఎస్ షర్మిళ సంసిద్ధమైయ్యారు.. అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిసిన వైఎస్ షర్మిళ.. తను స్థాపించిన పార్టీని విలీనం చేసేందుకు అంగీకరించారు. 4లో..

# ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ విస్తృత పర్యటన

## పలు కుటుంబాలకు నామ పరామర్శ

## నూతన వధువరులకు నామ నాగేశ్వరరావు ఆశీర్వాదం



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరం తో పాటు జిల్లా లో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. 2లో..

# రండీ సార్..

### తుమ్మలను కలిసిన భట్టి విక్రమార్క

### కాంగ్రెస్ కు రావాలని తుమ్మలను కోరిన భట్టి విక్రమార్క

### కార్యకర్తల అభిష్టమే..నా ఇష్టమన్న తుమ్మల



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కలిశారు.. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. కలిసిపనిచేద్దామని, తెలంగాణకు పట్టిన చీడను గోదావరిలో కలిపేందుకు కలిసి రావాలని, కాంగ్రెస్ లో చేరాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కోరగా కార్యకర్తలే నా నిర్ణేతలని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. 2లో..

# ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా..


- రాజకీయాల కోసం కొందరిలా పుట్టిన గడ్డను మార్చను
- ఇప్పుడు ఖమ్మం.. ఆ తరువాత పాలేరు అని అనుకోను
- ఖమ్మంకు మంత్రి రావడం వల్లనే ఇంత అభివద్ధి జరిగింది
- ఓడిపోయిన తుమ్మలను మంత్రిని చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది
- స్వార్థ రాజకీయాల కోసం కొందర్ని బలిచేస్తున్నారు
- బీఆర్ఎస్ ను దెబ్బతీసేందుకు రుమర్స్,గోబెల్ ప్రచారాలు
- కాంగ్రెస్ పై మండిపడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి అజయ్, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నేను ఖమ్మంలోనే పుట్టా.. ఖమ్మంలోనే పెరిగా.. ఖమ్మంలోనే ఎమ్మెల్యేగా అయ్యాను.. మంత్రిగా అవకాశం వచ్చింది.. అలా వచ్చింది కాబట్టే ఖమ్మం రూపురేఖలే మారాయి.. అభివద్ధిలో నెంబర్ వన్ స్థానం సాధించింది.. ఖమ్మంలోనే పుట్టి పెరిగిన నేను పదవుల కోసం, రాజకీయాల కోసం ప్లేస్ మార్చను.. ఇప్పుడు ఖమ్మం, ఆ తరువాత పాలేరు అని అనుకోను.. నేను ఖమ్మంలోనే పోటీ చేశాను.. పోటీ చేస్తాను.. గెలుస్తాను.. 5లో..

# రండీ సార్..



## సంచలనంగా మారుతున్న తుమ్మలతో బేటి

**శనివారం ఖమ్మం నగరంలోని గొల్లగూడెం తుమ్మల క్యాంఫ్ కార్యాలయంలో తుమ్మల నాగేశ్వరరావు ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బేటి కాగా, తుమ్మలను కాంగ్రెస్ లో చేరాలని పొంగులేటి ఆహ్వానించారు. ఈ బేటి రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశనీయంగా మారగా, మరసటి రోజే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దమ్మపేట మండలానికి అనుచరులతో కలిసి వెళ్లి మాజీ మంత్రి తుమ్మల ఇంటికి చేరుకుని ఆహ్వానించడం రాజకీయంలో హాట్ టాఫిక్ గా మారింది. రోజురోజుకు తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతు పెరుగుతుండటంతో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.**

(మొదటిపేజీ తరువాయి..)

ఇదంతా భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగలపల్లి మండలంలోని తుమ్మల నివాసంలో జరిగింది.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన అనుచరులతో కలిసి దమ్మపేట మండలంలోని గండుగలపల్లి వెళ్లి తుమ్మలను కలిశారు. ఆయన్ను అలింగనం చేసుకున్నారు. అనంతరం భద్రాచలం రామాలయం నుంచి తెప్పించిన ప్రత్యేక చాలువతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను తుమ్మల నాగేశ్వరరావు సన్మానించారు. అనంతరం కొద్దిసేపు బేటి అయ్యి ప్రస్తుత రాజకీయాలపై మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ లోకి రావాలని కోరినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. రాష్ట్రంలో నిజాయతీగా రాజకీయాలు, విలువలతో కూడిన నాయకులు కరువైయ్యారని, విలువలతో కూడిన నాయకులు తుమ్మల నాగేశ్వరరావు అని కొనియాడారు. అలాంటి వారు కాంగ్రెస్ పార్టీలో ఉంటే మరింత బలం చేకూరుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో 10కి పది స్థానాలు గెలుపుకు, రాష్ట్రంలో కొన్ని స్థానాల గెలుపుకు తుమ్మల చేరిక బలం చేకూరుతుందన్నారు. అలాంటి తుమ్మలను పార్టీలోకి ఆహ్వానించేందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే తుమ్మలను కలిసి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 40ఏండ్లుగా తనను ఇంతటి వాడిని చేసిన అనుచరులు, మద్దతు దారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. నా లక్ష్యం సీతారామప్రాజెక్టు పూర్తి చేయడమేనని అన్నారు. అది నేరవేరి గోదావరి, క్రిష్ణమ్మ నీళ్లను కలిపి ఆ నీటితో జిల్లా ప్రజల కాళ్లు కడిగితే నా రాజకీయ లక్ష్యం నేరవేరుతుందని, ఆ తరువాత రాజకీయాలకు స్వస్తి చెబుతాని అన్నారు. నా కోసం ఇంత దూరం వచ్చి, కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు, వారి అనుచరులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ విస్తృత పర్యటన



(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా గుట్టల బజార్ లో ఇటీవల మృతి చెందిన డాక్టర్ రాధాకృష్ణ మూర్తి గారి ఇంటికెళ్లి వారి సతీమణి యలమంచిలి సరళాదేవి గారి చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ రమాదేవి తదితరులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.సరలాదేవి గారి ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని వేడుకున్నారు. ఖమ్మం బాలాజీనగర్ లోని శ్రేష్ట హాస్పటల్ లో తాళ్లూరి హరీష్ తండ్రి తాళ్లూరి మలేశ్వరరావును నామ పరామర్శించారు. అలాగే ఖమ్మం ఆర్.టి.ఓ ఆఫీస్ రోడ్ లో ఉంటున్న ఎన్.ఆర్.ఐ క్రిష్ణప్రియ కాలు ఫ్యాక్చర్ అయ్యింది. వారిని కూడా నామ పరామర్శించారు. ఖమ్మం రూరల్ మండలం కరుణాగిరి లో గునుగుంట్ల శ్రీనివాసు (వాసు స్వామి) మాతృమూర్తి లక్ష్మీ ఇటీవల చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను కూడా నామ పరామర్శించారు.అలాగే ఖమ్మంలో కొండ్రు సత్యనారాయణ ను , ధనాల శ్రీను ను, రాయపూడి జైకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖమ్మం కొత్తగూడెంలో ఎర్రబోయిన ముత్తమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి , శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. అల్లీపురం లో రావూరి సత్యనారాయణ మృతికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.



### ఆస్పత్రిని ప్రారంభించిన నామ


ఈ సందర్భంగా ఎంపీ నామ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని నెహ్రూనగర్ లో శరత్ చంద్ర హాస్పటల్ ను ప్రారంభించి, శుభాశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం కొత్తగూడెంలో చిమ్మట వెంకన్న గారి ఇంటికెల్లి నూతన వధూవరులు నాగరాజు-మానస లను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ,పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కార్పొరేటర్లు పైడిపల్లి రోహిణి, రావూరి కరుణా సైదుబాబు, కిలారు రాంబాబు, ఖమ్మం రూరల్ మండల రైతు కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న,తాళ్లూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, జర్పుల వెంకన్న, లక్ష్మణ్ నాయక్, రమేష్ , నామ సేవా సమితి నుంచి రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో తగలబడిన డీసీఎం

**క్లీనర్ సజీవదాహనం.. డ్రైవర్ కు తీవ్రగాయాలు**
**ఖమ్మం-సూర్యపేట జాతీయ రహదారిపై ఘటన**
**సంఘటనను పరిశీలించిన సీఐ, ఎస్ఐ**

(కూసుమంచి-విజయంన్యూస్)

అర్ధరాత్రి కెమికల్ లోడ్ తో వెళ్తున్న డీసీఎం మంటల్లో పూర్తిగా దగ్ధమైంది.. క్లీనర్ డీసీఎంలోనే సజీవదాహనం కాగా, డ్రైవర్ కు తీవ్రగాయాలతో బయటపడ్డాడు. ఈ దారుణ సంఘటన శనివారం అర్ధరాత్రి ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని గుర్వాయిగూడెం తండా సమీపంలో ఖమ్మం-సూర్యపేట జాతీయ రహదారిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న డీసీఎం వాహనానికి మంటలు అలుముకున్నాయి.. నిమిషాల్లో మంటలు ఎగిసిపడటంతో అటుగా రాకపోకలు చేస్తున్న వారందరు వాహనాలు ఎక్కడిక్కడే నిలిపివేశారు. నిమిషాల వ్యవధిలోనే డీసీఎం పూర్తిగా దగ్ధమైంది.. కాగా ఆ మంటల్లో డీసీఎం క్లీనర్ సజీవదాహనం కాగా, డ్రైవర్ తీవ్రగాయాలతో బయటపడ్డాడు. అతన్ని తోటీ ప్రయాణికులు, హైవే పోలీసులు తక్షణమే 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి కూడా సిరియస్ గా ఉన్నట్లుగా తెలిసింది. అయితే ఆ మంటలు వల్ల జాతీయ రహదారి సుమారు 100 అడుగుల మేర పాక్షికంగా దెబ్బతిన్నది. డీసీఎం క్యాబిన్ 90శాతం దగ్ధమైంది. పాతఇనుము కూడా పనికిరాకుండా మాడిపోయింది.. ఈ సంఘటన సమాచారం అందుకున్న



కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో మృతుడి వివరాలను సేకరించగా, అనకాపల్లి, ఎస్.రామవరంకు చెందిన వాసం ఆదినారాయణ (43) గా గుర్తించారు. అలాగే క్షతగాత్రు డు వాహనానికి డ్రైవర్ కమ్ ఓనర్ గా పనిచేస్తున్న అదే గ్రామానికి చెందిన కుక్కశెట్టి వెంకటేష్ గా గుర్తించారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే ప్రమాదానికి గల కారణం రసాయనం నింపిన డ్రమ్ముల లోడుతో తుని నుంచి చర్లపల్లి వెళ్తున్న వాహనంగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మరో ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి

మోటర్ సైకిల్ను కంటైనర్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడిక్కటే చనిపోయిన సంఘటన ఆదివారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద చోటు చేసుకుంది. నేలకొండపల్లి చెందిన మైసా సైదులు(36) తన మోటర్ సైకిల్ పై ఊరికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో నాయకన్ గూడెం వద్ద ఎదురుగా వస్తున్న కంటెనర్ ఢీకొట్టడంతో సైదులు అక్కడిక్కడే చనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# రాజకీయ నిరుద్యోగులు వస్తున్నారోచ్..జర జాగ్రత్త

**ముసలి కన్నీరు కారుస్తారు..సంచినిండా పైసలతో వస్తారు..**

**తట్టెడు మట్టి పోయినోడు..అసెంబ్లీ గేటు తాయనీయడంటా.?**

**తరిమేందుకు ఖమ్మం ప్రజలు సిద్దంగా ఉండాలి**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం జిల్లాకు రాజకీయ నిరుద్యోగులు వస్తున్నారని, వారందరు ముసలికన్నీరు కారుస్తూ.. సంచినిండా పైసలతో వస్తున్నారని.. వారి పట్ల ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆర్టీసీ కన్వెన్షన్ సెంటర్ శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. వారు పదవిలో ఉన్న అంత కాలం ఖమ్మంలో ఒక్క శిలాఫలకం కూడా నిర్మించలేదని ఆరోపించారు. ఎంపీగా పనిచేసిన పొంగులేటి ఖమ్మం నియోజకవర్గంలో ఒక్క శిలాపలకం చూపిస్తాడా..? తట్టెడు మట్టి పోశాడా..? అని విమర్శించారు. ఖమ్మంకు తట్టెడు మట్టి కూడా పోయానివాడు అసెంబ్లీ గేటు తకానియను అని అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. ముసలి కన్నీరు కారుస్తూ డబ్బు రాజకీయం చేయాలి అని వస్తున్నారు,వారిని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బస్ స్టాండ్ నిర్మాణం కోసం అనేక ఇబ్బందులు పడినం.. అనేక మంది అధికారులను ఇబ్బందులు పట్టి మరి పూర్తి చేసిన. నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారుల వెంట పడిన. వారిని నిత్యం ఇబ్బందులు పెట్టిన అధికారులు పెద్ద మనసు చేసుకుని పూర్తి చేశారని అన్నారు. మధ్యలో కరోనా వచ్చింది. అలాంటి క్లిష్ట



పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని నిలబడి నేడు సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి 43 వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపింది సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. హైదరబాద్లోని ఎంజీబీఎస్, జేబీఎస్ బస్ స్టాండ్ తరువాత అంత పెద్ద బస్ స్టాండ్ మన ఖమ్మంలోని ఉందని గర్వంగా చేప్పారు. 30 ప్లాట్ ఫాం తో అద్భుతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఏం చేశావయ్య నీ ఖమ్మం కు అని ఎవరైనా అడిగితే ప్రజలకు అవసరమయ్యే అద్భుతమైన బస్ స్టాండ్ నిర్మాణం చేసినం అని గర్వంగా చెప్తా అని అన్నారు. పక్కనే టూరిజం హెూటల్, బహుళ సంస్థల షాపింగ్ మాల్ హెూటల్స్ వచ్చినాయని అదే అభివద్ధికి నిలువుటద్దమని అన్నారు. ఆర్టీసి సంస్థల అభివృద్ధి కోసం రూ.200 కోట్లు రుణం తీసుకుని అభివృద్ధి చేస్తాం. మాల్ అండ్ మల్టీప్లెక్స్ లు, కన్వెన్షన్ హాల్స్ ఇలా కమర్షియల్ సంస్థలు ఎర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఖమ్మంలో ఇంతటి అద్భుత కన్వెన్షన్ హాల్ లేదు.. దాదాపు 2వేల మందికి సరిపడుగా అధునాతన డిజైన్ తో రూ.40 కోట్లతో నిర్మిస్తున్నాం. ఆర్టీసీకి ఆదాయం వస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలం. సంస్థను కాపాడటంతో పాటు రవాణా సౌకర్యాలను సులభతరం చేస్తాం.కొందరు పిచ్చి వెదవలు ఆర్టీసి అస్థులపై కేసీఅర్ కన్నేశాడు అని కారుకూతలు కూస్తున్నరు.. ఆ వెదవలు చెప్తున్నా.. ఆర్టీసి సంస్థ కు ఆస్తులు క్రియేట్ చేసి సంస్థను బ్రతికించిందే కేసీఅర్ అని అన్నారు. ...కరోనా కష్టకాలంలో ఆర్టీసి మూసే పరిస్థితి వచ్చిందని, ఎక్కడ బెదరకుండా ప్రభుత్వం తరుపున నిధులు మంజూరు చేసి సంస్థను బ్రతికించింది కేసీఅర్ అని స్పష్టం చేశారు. కేసీఅర్ కాకుండా ఎవరు ఉన్నా ఈ పాటికే సంస్థను ముసివేసే పరిస్థితి వచ్చేదన్నారు. ఆర్టీసి బస్సులు ప్రతి రోజు 6 లక్షలు డిజిల్ వినియోగిస్తున్నదని, ఒక పక్కన నష్టాలు వస్తున్న ఎక్కడ వెనకడుగు వెయ్యకుండా నిర్విరామంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయని వస్తారు కొందరు.. టక్కు టమార గోకర్ణ గజకర్ణ విద్యలు ప్రదర్శిస్తారని, వాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వాళ్ళు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీలేదని, ఒక్క శిలాపాలక కూడా లేదు జిల్లాలో అని అన్నారు. చేస్తే కదా ఉండేది. వాళ్ళు కూడా మాట్లాడతారు.. కేసీఅర్ ను గద్దె దింపుతాం.. బంగళాకాతంలో కలుపుతామని ప్రేలాపనలు పేలుతున్నరు. ప్రజలే మీ భరతం పడతారని హెచ్చరించారు. ఖమ్మం చైతన్య పరమైన, లిఫ్ట్ అభ్యుదయ భావాలతో ప్రజలు ఉన్నారు.. విజ్ఞులైన ఖమ్మం ప్రజలకు ఎవరు ఎంటో బాగా తెలుసన్నారు.

# ప్రతి ఓటర్‌ను కలవాలి

**కాంగ్రెస్ డిక్లరేషన్ లపై ప్రచారం చేయాలి**

**బీఎల్ఏలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిసిసి మెంబర్ మొహమ్మద్ జావేద్ విజ్ఞప్తి**

**నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఎల్ఏలతో సమీక్ష సమావేశం**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

మండలంలో ప్రతి ఓటర్ ను కలిసి కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్లను వివరించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆధ్వర్వంలో ఆదివారం రఘునాథపాలెం మండల బూత్ స్థాయి ఏజెంట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...గ్రామ స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లే కీలకమని, ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్ నమోదు ప్రక్రియ, కొత్త ఓటర్ లిస్ట్ లో పేరు ఉందో చుస్కోడం వంటి విషయాలపై ఓటర్ తో చర్చించాలని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... ప్రతి గడపకు కాంగ్రెస్ కార్యాచరణ తీసుకెళ్లాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంలో ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు. పాల్గొన్నవారు తుల్లురి బ్రహ్మయ్య, మువ్వ విజయ్ బాబు, చోటే బాబా, కరుణాకర్ రెడ్డి, వడ్డే నారాయణ, సత్యం బాబు, రబ్బానీ, ఏలూరు రవి, బూత్ ఏజెంట్స్, గ్రామ అద్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం**

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి,తూము.చౌదరి**

**(కొత్తగూడెం-విజయంన్యూస్)**

కొత్తగూడెం మున్సిపాలిటీ 1 వార్డు నాయకులు బాలప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి,జతూము చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు లోని ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను అందిస్తూ గత 70 సంవత్సరాల చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పేదవారికి చేయూతనిచ్చిందని ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పేదవారికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియపరుస్తూ రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడం నిరుద్యోగులకు 4000 భృతి ఇస్తామని మహిళలకు వంటగ్యాస్ 500 రూపాయలకే అందిస్తామని రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాంద్ర నాగబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, చిమట నాగేశ్వరావు, మైనార్టీ నాయకులు గౌస్, అయూబ్ ఖాన్, ఖమర్, సుందర్లాల్ కోరి, రామనాథం,సమ్మయ్య, నరేష్, సత్యనారాయణ రెడ్డి, దేవరగట్ల ప్రసాద్, కుమార్, వరప్రసాద్, దుర్గరాశి సతీష్, నిరంజన్ రెడ్డి, శాంతి, ఉమా, పుష్ప, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీగా 'షర్మిళ'

(మొదటిపేజీ తరువాయి..)

**అంతే కాకుండా టిక్కెట్లను కేటాయించాలని అడిగిన వైఎస్ షర్మిళకు అధిష్టానం సానుకూలంగా స్పందించింది.. అయితే వైఎస్ షర్మిళ కాంగ్రెస్ అగ్రనేతలతో ఏం మాట్లాడారు.. ఎప్పుడు పార్టీని విలీనం చేస్తున్నారు..? ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే విషయంపై 'విజయం' పత్రిక ప్రతినిధి అందించే ఎక్స్ క్ల్యూజివ్ రాజకీయవిశ్లేషణాత్మక కథనం మీ కోసం..**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిళ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వంత చెల్లెలు..గత పదేళ్ల క్రితం రాజకీయమంటే ఏంటో తెలయని ఆమె.. సోదరుడు జైలుకు వెళ్లిన సమయంలో పార్టీ ప్రచార బాధ్యతలను చేతపట్టి ఒంటి చేత్తో పార్టీని నడిపించి పాదయాత్ర చేసి నమ్మిన నాయకత్వానికి భరోసానిచ్చింది ఆమె... ఆ తరువాత ఏపీలో వైసీపీ పార్టీ జయకేతనం ఎగరేసే విషయంలో ప్రధాన పాత్ర పోషించింది. ఆ తరువాత ఏం జరిగిందేమో కానీ.. రెండేళ్ల క్రితం తెలంగాణలో పార్టీ పెట్టేందుకు సిద్దమైంది.. వైసీపీ పార్టీకి బలమిచ్చిన, వైఎస్ఆర్ అభిమానులు ఎక్కువగా ఉన్నఖమ్మం కేంద్రంగా పార్టీని అవిష్కరించిన ఆమె పార్టీ నిర్మాణంలో వైఫల్యం కారణంగా వెనకడగు వేస్తూ, భవిష్యత్ కల్గిన పార్టీలో విలీనం చేసేందుకు అడుగులేస్తున్నారు. అతి త్వరలోనే పార్టీ విలీనం చేసేందుకు చర్యలు చేపట్టిన ఆమె రాజకీయ భవిష్యత్ పై ఆలోచన చేస్తున్నారు.. అతి కొద్ది రోజుల్లోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆమె దారి.. అసెంబ్లీ వైపా..? పార్లమెంట్ వైపా..? అనేది స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది..పూర్తి వివరాల్లోకి వెళ్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రచ్చబండ కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చాయి.. వైఎస్ఆర్ కుమార్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా ప్రకటించాలని ఎమ్మెల్యేలు సంతకాలు చేసి అధిష్టానానికి లేఖ రాసిన పరిస్థితి నుంచి కాంగ్రెస్ పార్టీ ని జగన్ దిక్కరించే స్థాయి వరకు వచ్చింది.. ఈ క్రమంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వంతంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు.ఈ పార్టీకి రాష్ట్రంలో ఎవరు ఊహించని అనూహ్య స్పందన లభించింది. వేలాధి మంది నాయకులు, కార్యకర్తలు జగన్ కు అండగా నిలుస్తూ ఆ పార్టీలో చేరారు. దీంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కక్ష్యసాధింపుకు దిగింది. కొన్ని అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారించిన సీబీసీఐడీ జగన్ మోహన్ రెడ్డిని



అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. అంతటితో జగన్ మోహన్ రెడ్డి కథ ముగుస్తుందని అనుకున్నారు. కానీ అన్నకు దగ్గ చెల్లెలు అన్నట్లుగా అప్పటి వరకు రాజకీయ ఓనమాలు ఎరుగని వైఎస్ఆర్ తనయురాలు వైఎస్ షర్మిళ తన సోదరుడు జగన్ మోహన్ రెడ్డికి బాసటగా నిలిచింది. అన్న బాధ్యతలను బుజాన వేసుకున్న వైఎస్ షర్మిళ అన్న స్థాపించిన పార్టీని బుజానవేసుకుని నడిపించారు. ప్రపంచ చరిత్రలోనే ఏ మహిళా నాయకురాలు చేయని సాహసం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి, పార్టీని నమ్ముకున్నవారందరికి భరోసాగా నిలిచింది. ఆ తరువాత సోదరుడు జగన్ మోహన్ రెడ్డి బయటకు వచ్చిన తరువాత కూడా అన్నతో కలిసి బహిరంగ సభలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంది. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అద్భుత విజయం సాధించింది.. వాస్తవంగా 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచిందంటే అది వైఎస్ షర్మిళ చేసిన పాదయాత్ర పుణ్య ఫలితమేనని బహిరంగంగానే చెప్పవచ్చు. కానీ ఆ ప్రభుత్వంలో వైఎస్ షర్మిల ప్రజాప్రతినిధి కాలేదు. కనీసం నామినేటేడ్, పార్టీ పదవిని కూడా పొందలేకపోయారు.

## తెలంగాణ రాజకీయాల్లోకి

వైఎస్ షర్మిళ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోకి రావాలని సంకల్పించారు. అందులో భాగంగానే 2021 సంవత్సరంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించారు. ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ వేదికగా పార్టీని స్థాపించారు. భారీ బహిరంగ సభను నిర్వహించిన ఆమె పార్టీ జెండా, ఏజెండాను ప్రకటించి, ఆ తరువాత సెప్టెంబర్ 2న పార్టీ జెండాను అవిష్కరించారు. ఖమ్మంలో జరిగిన బహిరంగ సభకు అనూహ్య స్పందన లభించింది. చాలామంది అగ్రనాయకులు షర్మిళతో నడిచారు. వైఎస్ షర్మిళ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వంపై మండిపడుతూనే ఉన్నారు. నిరుద్యోగ సమస్యపై, యువత సమస్యలపై, రైతుల కోసం అనేక పోరాట కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు వైఎస్ షర్మిళను అనేక ధఫాలుగా అరెస్ట్ లు చేయడం జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలపై వైఎస్ షర్మిళ తీవ్ర పదజాలంతో విమ్మర్శలు చేయడంతో జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. ఎప్పుడైతే షర్మిళ



జైలుకు వెళ్లిందో..? పార్టీ పరిస్థితి తెలంగాణలో దయనీయంగా మారింది.. పార్టీని నడిపించే అవకాశాలపై అదుష్టం నీళ్లు జల్లినట్లైంది.. దీంతో కాలక్రమేనా వైఎస్ షర్మిళ పార్టీలోకి వలసలు తగ్గాయి. సీనియర్ నాయకులు, ముఖ్యనాయకత్వం పార్టీ వైపు చూడటం లేదు. మీటింగ్ లకు హాజరువుతున్న జనం పార్టీలో చేరే విషయంలో వెనకడుగు వేస్తున్నారు.

## పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రమాణం

వైఎస్ షర్మిళ రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ కరుణగిరి సమీపంలో పార్టీ కార్యాలయం, ఇళ్లు నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అందుకు స్థలాన్ని నిర్ణయించి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఆమె పాలేరు ప్రజల సాక్షిగా, పాలేరు మట్టి సాక్షిగా పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తానని మాటిచ్చారు. పాలేరు బిడ్డగా అడుగుతున్న ఆశీర్వదించాలని కోరారు. ఆ తరువాత ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. అందుకు గాను పాలేరు నియోజకవర్గంలో సర్వే చేయించగా, కొంత పర్శంటేజీ మాత్రమే గెలుపుకు అవకాశాలు రావడంతో ఆమె డైనమాలో పడినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ గూటికి వైఎస్ షర్మిళ

వైఎస్ షర్మిళ కాంగ్రెస్ గూటిలో చేరేందుకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు ఆమె గత రెండు రోజులక్రితం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను ఢిల్లీలోని వారి స్వగ్రామంలో కలిసి పార్టీలో చేరే విషయంపై చర్చించారు. దీంతో సోనియా, రాహుల్ గాంధీలతో జరిగిన చర్చలు సఫలమైయ్యాయి. కాగా పార్టీని విలీనం చేయాలని వారు షర్మిళను అడిగగా, ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది.. సీట్ల విషయంలో కొన్ని డిమాండ్లను అధినేత్రి వద్ద ఉంచగా, వాటిని పరిశీలిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది.. కాగా వైఎస్ షర్మిళ మీడియాకు కూడా ఇదే విషయాన్ని చెప్పంది. అనంతరం ఢిల్లీ నుంచి నేరుగా ఇడుపులపాయకు వెళ్లి తండ్రి సమాది వద్ద నివాళ్లు అర్పించి తండ్రి ఆశీస్సులను అందుకుంది.



## త్వరలో ప్రియాంకగాంధీ సమక్షంలో

ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ అతి త్వరలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 15 లేదంటే 23న తెలంగాణలో పర్యటించే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు వచ్చే ప్రియాంకగాంధీ నేరుగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంగీకరించిన వైఎస్ షర్మిళ నివాసానికి వెళ్లనున్నారు. అక్కడ వైఎస్ఆర్ సతిమణి వైఎస్ విజయమ్మను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడనున్నారు. అదే రోజున వైఎస్ షర్మిళ, వైఎస్ విజయమ్మ కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకుని, వైఎస్ఆర్ టీపీ పార్టీని విలీనం చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఖమ్మం ఎంపీగా షర్మిళా

పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తానని మట్టి సాక్షిగా చెప్పిన వైఎస్ షర్మిళ.. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అవకాశాలున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది.. ఇటీవలే ఢిల్లీలో సోనియా, రాహుల్ గాంధీని కలిసిన వైఎస్ షర్మిళ సీట్ల విషయంలో చర్చించగా, పాలేరుతో పాటు మరో మూడు స్థానాలను అడిగినట్లు తెలుస్తోంది. కాగా ఏపీ రాజకీయ వ్యవహారాలను చూసుకోవాలని, కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపిస్తామని, సోనియా సూచించినట్లు సమాచారం. దీంతో వైఎస్ షర్మిళా ప్రస్తుతం తెలంగాణలోనే ఉంటానని చెప్పగా, సికింద్రాబాద్ తో పాటు ఒక రిజర్వేషన్ కల్గిన సీటును ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. పాలేరు ఇవ్వకపోతే నేను సూచించిన అభ్యర్థికి ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. పరిశీలిస్తామని సోనియాగాంధీ చెప్పడంతో సంతోషంతో వెనుదిరిగిన వైఎస్ షర్మిళ తెలంగాణ వచ్చిన అనంతరం కొంత మంది సీనియర్ రాజకీయ నేతల సలహా మేరకు ఖమ్మం ఎంపీగా వెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో ఇదే విషయాన్ని సోనియాగాంధీకి తెలియజేయగా ఖమ్మం ఎంపీగా పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎస్సీ, ఎస్టీలలో రిజర్వుడ్ సీటు ఎక్కడ నుంచి అడగాలనే విషయంపై తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. అయితే ఖమ్మం ఎంపీగా పోటీ చేసేందుకు అంగీకరించిన వైఎస్ షర్మిళకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలు ఎలా రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాల్సిందే.?

# ఓటు ప్రాధాన్యత యువతకు తెలపాలి

## 18ఏళ్లు నిండిన వారందరికి ఓటు హక్కు కల్పించాలి

## ఖమ్మం రూరల్, ముదిగొండ మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 3(విజయంన్యూస్):**

ఓటు ప్రాధాన్యతను యువతకు తెలియజేసేలా, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు అయ్యేలా బి.ఎల్.ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఓటర్లకు సంబంధించి పెండిరగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, మద్దులపల్లి, ముదిగొండ మండలం ముదిగొండ, మేడేపల్లి, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 సంవత్సరముల వయస్సు కలిగిన ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వివిఐపిలు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే శానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపెయిన్ డే గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓ లు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విఆర్ఏ లు బిఎల్ఓ లుగా ఉండి, ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బిఎల్ఓ రిజిస్టర్లు, ఫారాలు క్రొత్త బిఎల్ఓ లకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్త బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం తెల్దారు పల్లిలో వెంచర్ లే అవుట్, గ్రీన్‌బెల్ట్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముదిగొండ మండలం యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనఊరు-మనబడి పనులను పరిశీలించి ఈ నెల 30లోపు పనులన్నీ పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్, ముదిగొండ తహసీల్దార్లు రామకృష్ణ, రామారావు, ఖమ్మం రూరల్ సెక్టార్ అధికారి రాజారావు, బిఎల్ఓలు, అధికారులు తదితరులున్నారు.

# ఇక్కడే పుట్టా..ఇక్కడే పెరిగా

(మొదటిపేజీ తరువాయి..)

రాజకీయాల కోసం స్వార్థప్రయోజనాల కోసం మాట్లాడనని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో నాపై ఓడిన తుమ్మల నాగేశ్వరరావును పిలిచి మంత్రిని చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. ఆ తరువాత పాలేరుకు సిఫ్ట్ అయ్యారని తెలిపారు. ఆనాడు సీఎం కేసీఆర్ పిలిచి మంత్రి పదవి ఇవ్వకుంటే ఇప్పుడెక్కడ ఉండేవారో అర్థం చేసుకోవాలన్నారు. అందరిలా రాజకీయాల కోసం స్థలాలు మార్చేవాడ్ని కాదని, మాది గెలిచిన ఖమ్మమే.. ఓడిపోయిన ఖమ్మమేనని, కొందరిలా మారిపోవడం మాకు ఇష్టముండదన్నారు. ఒక్కసారి ఖమ్మం వైపు చూసి మరోసారి పాలేరు వైపు





పోదాం అనే ఆలోచన మాది కాదన్నారు. నేను ఇక్కడ భూమిపుత్రుడిని, మీకోసమే పనిచేస్తానని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఒక్కసారి ఖమ్మంకు మంత్రి పదవి వచ్చినందుకె ఇంత అభివృద్ధి చేసుకున్నామని, మరోసారి మంత్రి పదవి వస్తే ఎలా ఉంటుందో..? మీరే ఊహించుకోవాలన్నారు. కొందరికి కడుపు నొప్పి వస్తే అందరికి కడుపు నొప్పి రావాలి అని కొందరు భావిస్తున్నారని, అది వారి స్వార్థ రాజకీయాల కోసం కొందర్ని బలి చేస్తున్నారని ఆరోపించారు. సమయానుకూలంగా అందరికి అవకాశాలు రావాలి అని అనుకోవాలని, కానీ మర్రిచెట్టులా ఉంటే కుదరదన్నారు. యువకులు రాజకీయాలలోకి రావాలి అంటే మాకు అవకాశం ఇస్తేనే వస్తాం,కేసీఆర్ కూడా ఇంకొక తరాన్ని తయారుచేసుకోవాలంటే సీట్ల సర్ధుబాటు తప్పదన్నారు. కొందరికి ఒక్కసారి అవకాశం ఇస్తే దానిని సరిగ్గా సద్వినియోగం చేసుకోలేకపోయారని తుమ్మలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖమ్మం అభివృద్ధిలో ముందు ఉంది,దానిని వెనుకకు నెట్టాలి అని కొందరు కలలు కంటున్నారని, ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రుమర్స్, గోబెల్ ప్రచారాల ద్వారా మనల్ని ఆగం చేయాలి అని చూస్తున్నారని, అలాంటి వారి పట్ల తస్మాత్ జాగ్రత్త

**అజయ్ గెలవడం ఖాయం: పువ్వాడ నాగేశ్వరరావు**

ఖమ్మం నియోజకవర్గంలో పువ్వాడ అజయ్ గెలవడం ఖాయమని, మీ అందరి ఆశీస్సులతో మరోసారి ఆయన గెలుస్తాడని, హ్యాట్రిక్ సాధిస్తాడని మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు జోస్యం చెప్పారు.. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పువ్వాడ అజయ్ వల్లనే ఖమ్మం ఇలా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, ఆ సమస్యలను పరిష్కరించే వరకు నిద్రపోకుండా పనిచేస్తున్నాడని, మన అందరి బాగోగులు చూసుకుంటాడని..మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అజయ్ అందరివాడు,కొందరివాడు కాదని అన్నారు. ఖమ్మంను అభివృద్ధి చేయడంలో అజయ్ జయప్రదం అయ్యాడు,మరింత చేయాల్సి ఇంకా ఉందన్నారు. అజయ్ అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతున్నాడని అన్నారు. నేను ఆశీర్వదిస్తున్న,మీరు కూడా ఆశీర్వదించండి విజయమే మనకు పరిష్కార మార్గమని అన్నారు.



# నిత్యవసర సరుకులు పంపిణీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 3(విజయం న్యూస్):**

మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆదేశాల మేరకు ఆయన అభిమానులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చిలుకూరి మౌనిక-జీవకుమార్ అనే వికలాంగ దంపతులకు నిత్యవసరాలు పంపిణీ చేసి ఆర్ధిక సహాయం చేశారు. అదేవిధంగా బ్యాండ్ జానీ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి, నిత్యవసరాలు, ఆర్ధిక సహాయం చేశారు. ఈ సహాయాన్ని స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఏరువ నవీన్, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పూర్ణకంటి నాగరాజు, షేక్ నజీర్, చీటి ముత్తయ్య, సురేష్, రాకేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వీరుల త్యాగాలను గౌరవిద్దాం..శ్యాంసుందర్ నాయక్

**ఏన్కూరు. సెప్టెంబర్ 3 (విజయం న్యూస్)**

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరులైన వీరులందరినీ గౌరవించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్ నాయక్ అన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల జ్ఞాపకార్థం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నా నేల.. నా దేశం పేరుతో వీరులు నడయాడిన ప్రతి గ్రామం నుండి మట్టి సేకరించే కార్యక్రమం ఏర్పాటు చేశారు.. దీనిలో భాగంగానే ఆదివారం ఏన్కూరులోని రామాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం ఆలయ పూజారి రంగాచార్యులు దేవాలయం లోని మట్టిని కలశంలో వేసి నా నేల.. నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల గంగుల నాచారంలో అనారోగ్యంతో మరణించిన తురసం వెంకటేశ్వర్లు మల్కం నాగమణి కుటుంబాలను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.. ఇరువురి కుటుంబాలకు యాభై కేజీల చొప్పున బియ్యాన్ని అందచేశారు.. ఈ కార్యక్రమంలో నా నేల.. నా దేశం కార్యక్రమం మండల ఇంచార్జ్ దొంతు జ్వాలా నర్సింహారావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి ఈసం రమేష్ మండల ప్రధాన కార్యదరసులు చింతనబోయిన రాందాస్ గుగులోత్ శశికిరన్ నాయకులు వజినేపల్లి ధరగయ్య ఏర్పుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.